# పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

## రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి

బడంగ్‌పేట, మార్చి11:సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలపై పోలీసు అధికారులతో సమీక్షించారు. స్టేషన్ పరిసరాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. సిబ్బంది పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఉపయోగపడే పలు రకాల మెలకువలను సిబ్బందికి తెలిపారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరుపై ఆరా తీశారు. సీసీ టీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి.. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అధికారులతో మాట్లాడుతున్న సీపీ తరుణ్ జోషి

# సమస్యాత్మక ప్రాంతాలపై అప్రమత్తంగా ఉండాలి

## మహేశ్వరంలో పర్యటించిన రాచకొండ సిపి తరుణ్ జోషి



**మన తెలంగాణ/సిటీబ్యూరో:** సమస్యాత్మక ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి సోమవారం మహేశ్వరం జోన్ పరిధిలోని పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కమిషనర్ స్వయంగా సిబ్బంది ప్రతీ ఒక్కరి పని విధానాన్ని పరిశీలించి, విధి నిర్వహణలో ఉపయోగపడే పలు రకాల మెళకువలను సిబ్బందికి తెలియజేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించడంతోపాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను స మీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యం: రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి

పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణతో పాటు మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి తెలిపారు. సోమవారం సాయంత్రం పహాడీషరీఫ్ ఠాణాను ఆయన సందర్శించారు. ఇటీవల చోటుచేసుకుంటున్న హత్యలు, పహాడీషరీఫ్ పరిసరాల్లో రౌడీషీటర్ల ఆగడాలపై ఆరా తీశారు. ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల పనితీరుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**డీసీపీ సునీతారెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ గురువారెడ్డిలతో సమావేశమైన కమిషనర్**

# పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్‌ను సీపీ ఆకస్మిక తనిఖీ

- **సిబ్బందితో నేరుగా మాట్లాడి వివరాలు సేకరణ**



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పహాడీ షరీఫ్ పోలీస్‌స్టేషన్‌ను రాచకొండ సీపీ తరుణ్ జోషి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాచకొండ కమిషనరేట్‌లో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సోమవారం మహేశ్వరం జోన్ పరిధిలోని పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్, సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కమిషనర్ స్వయంగా సిబ్బంది ప్రతీ ఒక్కరి పని విధానాన్ని పరిశీలించి, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు అందించే సేవలపై వివరించారు. విధి నిర్వహణలో ఉపయోగపడే పలు రకాల మెళకువలను సిబ్బందికి తెలియజేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలిం చడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.



అధికారులు, సిబ్బందితో మాట్లాడి పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్ తనిఖీ



**దిశ, బడంగ్ పేట్ :** రాచకొండ కమిష నరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సోమవారం పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్‌ను కమి షనర్ తరుణ్‌జోషి సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, మౌలిక సదు పాయాలను పరిశీలించారు. కమి షనర్ స్వయంగా అధికారులు, సి బ్బంది పనితీరు, సామాన్య ప్రజల కు అందిస్తున్న సేవలను గమనిం చారు. విధి నిర్వహణలో ఉపయో గపడే పలు రకాల మెళకువలను సిబ్బందికి వివరించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రో లింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అం శాలను సమీక్షించారు. సమస్యా త్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారు లను ఆదేశించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటు న్న చర్యలను అడిగి తెలుసుకున్నా రు. మహిళా భద్రతకు అధిక ప్రా ధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డి, మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాం త్ రెడ్డి, పహాడిషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గు రువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న
రాచకొండ సీపీ తరుణ్ జోషి, చిత్రంలో డీసీపీ సునితారెడ్డి

# పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను.. ఆకస్మికంగా తనిఖీ చేసిన రాచకొండ సీపీ

హైదరాబాద్ సిటీ, మార్చి 11(ఆంధ్రజ్యోతి): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌లో పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది ప్రతీ ఒక్కరి పని విధానాన్ని పరిశీలించి, విధి నిర్వహణలో ఉపయోగపడే పలు రకాల మెళకువలను తెలియజేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. సీసీటీవీల నిర్వహణపై ఆరా తీశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సీపీ వెంట మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.